

వేములవాడ రూరల్: చంద్రగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును పూలమాలతో సన్మానిస్తున్న సర్పంచ్ రాజేశం, నాయకులు



వేములవాడ: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును సన్మానించి మద్దతు తెలుపుతున్న పట్టణ స్వర్ణకార సంఘం నాయకులు



వేములవాడ రూరల్: తుర్కాశినగర్‌లో నేలపై కూర్చొని కార్యకర్తలతో ముచ్చటిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

# బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

*బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని.. ప్రభుత్వ పథకాలన్నీ కొనసాగాలంటే మరోసారి కారు గుర్తుకే ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులు సోమవారం ఇంటింటా విస్తృత ప్రచారం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ గడపగడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.*

*– వేములవాడ/వేములవాడ రూరల్/కోనరావుపేట/రుద్రంగి/చందుర్తి/కథలాపూర్, నవంబర్ 13*



- కారు గుర్తుకే ఓటేసి చల్మెడను గెలిపించండి
- బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం
- అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన

వేములవాడ: బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

• కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా చల్మెడ కూతురు నివేదిత, నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు గోపు పరశురాములు, వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ సర్పంచ్ ఉప్పుల శ్రీనివాస్, నాయకులు కేతిరెడ్డి రవీందర్‌రెడ్డి, పన్నాల లక్ష్మారెడ్డి, ఈర్ల పరశురాములు, మహేశ్, మదాసు భూమయ్య ఉన్నారు.

• రుద్రంగి మండల కేంద్రంలో ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులు సోమవారం బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ప్రచారం చేశారు. అభివృద్ధి, సంక్షేమ ఫథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్‌చెర్మన్ కంటె రెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు జమీలాబేగం, నాయకులు గంగం మహేశ్, మంచె రాజేశం, కేసిరెడ్డి నర్సారెడ్డి, దయ్యాల కమలాకర్, మాడిశెట్టి ఆనందం, చెప్యాల గణేశ్, రాసురి నర్సారెడ్డి, గొల్లెం నర్సింగ్, మరిగడ్డ సతీశ్, కొడగంటి శ్యామ్, తలారి నర్సయ్య, గెంటె ప్రశాంత్, నాయకులు పాల్గొన్నారు.

## చల్మెడ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి..

వేములవాడ రూరల్ మండలం ఫాజుల్‌నగర్, తుర్కాషినగర్‌కు చెందిన మండల కో ఆప్షన్ సభ్యుడు షాదుల్లా, బీజేపీ యువ నాయకులు మహ్మద్ అజ్జు, నవీన్‌యాదవ్, పొన్నం మహశ్ ఆధ్వర్యంలో 30మంది యువకులు వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరంహారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత బీఆర్ఎస్‌లో చేరారని వెల్లడించారు. మూడోసారి సీఎంగా కేసీఆర్, ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపించేలా యువకులు కష్టపడి పని చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బండ మల్లేశం, ఏఎంసీ వైస్ చైర్మన్ బాలర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు గోస్కుల రవి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు ఏశ తిరుపతి, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, సర్పంచ్ వేణుగోపాల్, షేక్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు ఆయా సంఘాల మద్దతు

చందుర్తి మండలంలో బీఆర్ఎస్‌కు ఆయా సంఘాలు మద్దతు తెలుపుతున్నాయి. ఇప్పటికే వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పలు సంఘాలను కలిసి అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించగా, వారు మద్దతు ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం, నాయీబ్రాహ్మణ సంఘం, ఫొటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ సంఘం నాయకులను సోమవారం సింగిల్‌విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్, నాయకులు కలిసి బీఆర్ఎస్‌కు బాసటగా నిలువాలని కోరారు. ఇక్కడ సర్పంచ్ రాపెల్లి గంగాధర్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ లింగాల మల్లయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ గుడిసె రమేశ్, సంఘాల అధ్యక్షులు ముత్యాల నరేశ్, కైర లింగయ్య, సభ్యులు వినయ్, బత్తుల అనిల్ తదితరులు ఉన్నారు.

## రజక సంఘం సభ్యుల మద్దతు చల్మెడకే..

రుద్రంగిలోని తూర్పువాడ రజక సంఘం సభ్యులు మండలాధ్యక్షుడు లింగంపెల్లి గంగాధర్ ఆధ్వర్యంలో వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహారావుకు మద్దతు తెలుపుతూ సోమవారం ఏకగ్రీవ తీర్మా నం చేశారు. ఈ సందర్భంగా లింగంపెల్లి గంగాధర్ మాట్లాడుతూ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఆదేశాల మేరకు, రజక సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, దుబ్బాక రమేశ్ ఆధ్వర్యలో రుద్రంగిలోని మడేలేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దేవయ్య సమక్షంలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడకు సంపూర్ణ మద్ద తూ తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండలాధ్యక్షుడు మొగిలి అంజయ్య, చందుర్తి మండలాధ్యక్షుడు సుద్దాల నర్సయ్య, నాయకులు మర్రిగడ్డ సతీశ్, లంకదాసరి సతీశ్, లింగంపల్లి శంకర్, అర్వెల్లి భూమయ్య, రామక్క, లక్ష్మి పాల్గొన్నారు.

## మద్దతు తెలిపిన పట్టణ స్వర్ణకార సంఘం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకే తమ మద్దతు ఉంటుందని వేములవాడ పట్టణ స్వర్ణకార సంఘం సభ్యులు ప్రకటించారు. సోమవారం పట్టణంలో స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చల్మెడ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు చల్మెడను సన్మానించారు. సమస్యలను పరిష్కరించాలని వారు చల్మెడను కోరగా, ఒక్కసారి అవకాశం ఇస్తే గెలిచిన వెంటనే తీర్చేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ సీనియర్ నేత ఏనుగు మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, గోలి మహేశ్, నరాల శేఖర్, కో ఆప్షన్ సభ్యుడు కట్కూరి శ్రీనివాస్, నేతలు రామతీర్థపు రాజు, కొండ కనకయ్య, గూడూరి మధు, గోపు బాలరాజు, కొండ నర్సయ్య, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు గిన్నెల శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌చారి, సభ్యులు ఉన్నారు.

## కులసంఘాల ఏకగ్రీవ తీర్మానం

కథలాపూర్ మండలంలోని దుంపేటలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ సంఘం, సిరికొండలో ముదిరాజ్ సంఘ సభ్యులు బీఆర్ఎస్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రకటించారు. అనంత రం కథలాపూర్ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, సిరికొండ శాలీవాహన సంఘం సభ్యులు బీఆర్ఎస్‌కు అండగా ఉంటామన్నారు. అలాగే గంభీర్‌పూర్‌లో ఎంపీపీ జవ్వాజి రేవతి ప్రచారం చేశారు. ఇక్కడ సర్పంచ్ పోతు సింధూజ, రాజశేఖర్, ఉపసర్పంచ్ జవ్వాజి శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బాబా శంకర్, నేతలు శీలం మోహన్‌రెడ్డి, నస్కూరి భాస్కర్, సత్యనారాయణ, రమేశ్ పాల్గొన్నారు.



కథలాపూర్: దుంపేటలో మ్యానిఫెస్టో పత్రం అందిస్తున్న చల్మెడ నివేదిత

## బీజేపీకి గొల్ల కుర్మల మద్దతు ఉండదు

మేడిపల్లి, నవంబర్ 13: బీజేపీకి గొల్లకుర్మల మద్ధతు ఉండదని యాదవ సంఘం మండలాధ్యక్షుడు రెబ్బాస్ మల్లయ్య ప్రకటించారు. సోమవారం భీమారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గొల్ల, కుర్మలకు బీజేపీ తీరని లోటు చేసిందని, తుల ఉమని నమ్మించి గొంతు కోశారని, టికెట్ ఇస్తామని చెప్పి ప్రచారం చేసుకొమ్మని చెప్పి తీరా నామినేషన్ కోసం వేలాది మందితో తరలివచ్చి నామినేషన్ వేసే చివరి సమయంలో బీ ఫాం వేరే వ్యక్తికి ఇచ్చి అవమాన పరిచారని మండిపడ్డారు. ఇది తుల ఉమకు జరిగిన అవమానం కాదని.. యావత్ తెలంగాణ రాష్ట్రంలోని గొల్ల, కుర్మలకు జరిగిన అవమానంగా భావించి వచ్చే ఎన్నికల్లో బీజేపీపై తగిన బుద్ధి చెబుతామన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు తాలుక గంగారాం, బొడ్డు బక్కన్న, దండిగెపు మోహన్, పంచాతి రాజేశం, జల మల్లయ్య, ఎర్రన్న, గంగమల్లయ్య, మల్లయ్య, రెడ్డి, వంగ రాజారాం, గంగరాజం, గంగారాం, గంగరాజం, రాజం, రాజన్న, మల్లేశం, అశోక్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కథలాపూర్: దుంపేటలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌కు మద్దతుగా తీర్మానం చేస్తున్న విశ్వబ్రాహ్మణసంఘం నేతలు



కథలాపూర్: గంభీర్‌పూర్‌లో బొట్టుపెట్టి ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ రేవతి



రుద్రంగి: చల్మెడకు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

## దుంపేటలో చల్మెడ కూతురు నివేదిత..

కథలాపూర్, నవంబర్ 13: దుంపేట గ్రామంలో సోమవారం సాయంత్రం వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా చల్మెడ కూతురు నివేదిత ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ అంబటి లత, పురుషోత్తం, వేణు, రఫీ, రమేశ్, రాకేశ్, శ్రీహరి, చౌదరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గంభీర్‌పూర్ గ్రామంలో ఎంపీపీ జవ్వాజి రేవతి

కథలాపూర్, నవంబర్ 13: గంభీర్‌పూర్ గ్రామంలో ఎంపీపీ జవ్వాజి రేవతి సోమవారం ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పోతు సింధూజ, రాజశేఖర్, ఉప సర్పంచ్ జవ్వాజి శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బాబా శంకర్, నాయకులు శీలం మోహన్‌రెడ్డి, నస్కూరి భాస్కర్, కాల్వ సత్యనారాయణ, బూస రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీకి కిషన్‌రెడ్డి రాజీనామా

కథలాపూర్, నవంబర్ 13: దుంపేట గ్రామానికి చెందిన బద్దం కిషన్‌రెడ్డి బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం తెలిపారు. కథలాపూర్ మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 30 సంవత్సరాలుగా బీజేపీలో పనిచేశానని, తనకు ఎప్పుడూ గుర్తింపు లభించలేదని, ఇటీవల తుల ఉమకు వేములవాడ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చి చివరి నిమిషంలో భీ ఫాం ఇవ్వకుండా మోసం చేయడంతో విసిగిపోయి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.